'స్వచ్ఛదనం- పచ్చదనం'ను విజయవంతం చేయాలి

జడ్పీ సీఈవో సరిత, డీఏవో వినోద్‌కుమార్

మాట్లాడుతున్న జడ్పీ సీఈవో సరిత

బచ్చన్నపేట, ఆగస్టు 2 : ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించే స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జడ్పీ సీఈవో సరిత సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల ప్రత్యేకాధికారి, డీఏవో వినోద్‌కుమార్, తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో మల్లికార్జున ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం- పచ్చదనంను ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు. అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో విద్యాకర్‌రెడ్డి, ఏపీవో కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : ఈ నెల 5వ తేదీ నుంచి గ్రామాల్లో నిర్వహించే స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డివిజనల్ ప్రత్యేకాధికారి, డీఎల్‌పీవో వెంకట్ రెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశానికి ఎంపీడీవో సుమన్ అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి మనోహర్, తహసీల్దార్ శంకరయ్య, డీటీ హరిప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుకన్య, మండల వైద్యాధికారి విష్ణు పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు : కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 5వ తేదీ నుంచి మండలం లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండల స్పెషలాఫీసర్ మాధవీలత తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎంపీడీవో శంకర్ అధ్యక్షత వహించగా ఆమె మాట్లాడారు. అందరూ మొక్కలు నాటి సంరక్షించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీవో చంద్రశేఖర్, తహసీల్దార్ సరస్వతి, ఎంపీవో మధుసూధనాచారి, ఏపీవో మోహన్‌రావు, ఏపీఎం రమేశ్ పాల్గొన్నారు.

కాశీ విశ్వనాథ ఆలయానికి విరాళం


విరాళం అందిస్తున్న పొన్నాల వంశీకృష్ణ

నర్మెట, ఆగస్టు 2 : మండల కేంద్రంలోని కాశీ విశ్వనాథ ఆలయ అభివృద్ధికి పొన్నాల వంశీకృష్ణ రూ.51,116 విరాళాన్ని అందించారు. వంశీకృష్ణను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షుడు జంగిటి అంజనేయులు, రంగరాజు వెంకట రమణారావు, దేవులపల్లి భాగ్యలక్ష్మి, కొండ బాలయ్య, ప్రజ్ఞపురం శ్రీధర్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ల అరెస్టు అప్రజాస్వామికం

బచ్చన్నపేట, ఆగస్టు 2 : మాజీ సర్పంచ్‌లను అక్రమంగా ముందస్తు అరెస్టు చేయించడం అప్రజాస్వామికమని మాజీ ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం చేపట్టిన చలో అసెంబ్లీ నేపథ్యంలో మండలం నుంచి వెళ్తున్న మాజీ సర్పంచ్‌లను ఎస్సై సతీశ్ ఆధ్వర్యంలో పోలీసులు అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు వడ్డేపల్లి మల్లారెడ్డి, నరెడ్ల బాల్‌రెడ్డి, కోనేటి స్వామి, పర్వతం మధుప్రసాద్ మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయడం లేదన్నారు. పెండింగ్ బిల్లులను చెల్లించిన తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలన్నారు. అరెస్టయిన వారిలో శశిధర్‌రెడ్డి, ఆజాం, ముశిని రాజుగౌడ్ ఉన్నారు.

గుండెపోటుతో ఆలయ అర్చకుడు మృతి

శ్రీనివాస్‌శర్మ(ఫైల్)

దేవరుప్పుల, ఆగస్టు 2: మండలంలోని పెదమడూరు శివాలయం అర్చకుడు మూటకోడూరు శ్రీనివాస్‌శర్మ (52) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. హైదరాబాద్‌లో ఉండగా గుండెపోటు రావడంతో దవాఖానకు తరలిస్తున్నందుగా కన్నుమూశారు. దీంతో గ్రామంలో విషాదం నెలకొంది. శ్రీనివాస్‌శర్మకు సతీమణి విశ్వనీత, కుమారులు సాయివివేక శర్మ, సాయి ప్రణీత్ శర్మ ఉన్నారు. మృతదేహాన్ని గ్రామానికి తరలించగా శనివారం అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. శ్రీనివాస్ శర్మ మృతిపై అర్చకులు ఉప్పల సురేశ్‌బాబు, ఉప్పల రమేశ్‌శర్మ, పెద్దాపురం వెంకటేశ్వరశర్మ, గిరీశ్‌బాబు, మాజీ సర్పంచ్ ఆకవరం సుజనారెడ్డి, పెద్దా రెడ్డి, మాజీ ఎంపీటీసీలు భిక్షపతి, పానుగంటి గిరి, బుక్క వెంకన్న, ఆకవరం రవీందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నాయకపు శ్రీనివాస్, బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, ఉమేశ్ సంతాపం తెలిపారు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

SSC LONG MEMO MISSING

★నేను, బాధిన వెలాంగని, తండ్రి: శ్రీనివాస్, DOB: 24-04-2003, పాఠశాల పేరు: ఫాతిమా బాలికోన్నత పాఠశాల. గత సంవత్సరం చదువల కారణంగా నేను నా Original SSC Long MEMO పోగొట్టుకోవడం జరిగింది. ఎవరికైనా దొరికితే క్రింది నంబరుకు తెలియజేయగలరు. సెల్: 8121352421, 8328388552. NTW-000

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899. NT-325779-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

125 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్

జఫర్‌గడ్, ఆగస్టు 2 : మండలంలోని సూరారం శివారులోని రైస్ మిల్లులో అక్రమంగా నిల్వ చేసిన 125 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు శుక్రవారం సీజ్ చేశారు. ఎస్సై రామ్‌చరణ్ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సంయుక్తంగా దాడులు నిర్వహించి అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యం డంప్‌ను సీజ్ చేశారు. ఎస్సై మాట్లాడుతూ సూరారం శివారులోని వంగ యాకయ్య రైస్ మిల్లులో రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేశారనే సమాచారంతో తనిఖీ చేశామన్నారు. దీంతో 125 క్వింటాళ్ల రేషన్ బియ్యం డంప్‌ను గుర్తించామన్నారు. బియ్యాన్ని సీజ్ చేసి డంప్ చేసిన వ్యక్తి రమేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా రేషన్‌బియ్యాన్ని నిల్వ చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

రఘునాథపల్లి, ఆగస్టు 2: తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన మండలంలోని కోమల్లలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన అమగంటి చంద్రయ్య- రాజమ్మ దంపతులు శుక్రవారం ఉదయం ఇంటికి తాళం వేసి పొలం పనులకు వెళ్లారు. ఈ క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు గడ్డపారతో తాళంను పగుల గొట్టి ఇంట్లోని బీరువాలో దాచిన రూ.70 వేలు అపహరించారు. చంద్రయ్య సాయంత్రం ఇంటికి రాగా ఇంటి తలుపులు తీసి ఉండడంతో ఆందోళనతో పరిశీలించారు. వ్యవసాయ పెట్టుబడుల కోసం అప్పు చేసి బీరువాలో దాచిన నగదు చోరీ జరిగినట్లు గుర్తించి బోరున విలపించారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై దూదిమెట్ల నరేశ్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎస్సై మాట్లాడుతూ అపరిచితులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

గిరిజనుల సమస్యలపై అధికారులు దృష్టి సారించాలి

- పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి
- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్

సమావేశంలో మాట్లాడుతున్న జాటోత్ హుస్సేన్ నాయక్

జనగామ, ఆగస్టు 2 (నమస్తే తెలంగాణ) : జిల్లాలో షెడ్యూల్డ్ తెగల ప్రజలకు సంబంధించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పరిష్కరించాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ జిల్లా అధికారులకు సూచించారు. శుక్రవారం సాయంత్రం జిల్లాలోని చంపక్ హిల్స్ గిరిజన పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న వసతి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి ఆయా శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. హుస్సేన్‌నాయక్ మాట్లాడుతూ జనగామలోని గిరిజన ఆశ్రమ పాఠశాలకు సంబంధించిన భవన నిర్మాణ విస్తరణకు భూ సేకరణ నివేదికను పక్షం రోజుల్లో ఇవ్వాలని ఆదేశించారు. పీవోఏ యాక్ట్ కింద ఎస్టీ అట్రాసిటీ కేసులను నమోదు చేయాలని, తండాల్లో వీధి దీపాలు, రోడ్లు, మరమ్మతులు వెంటనే చేపట్టాలన్నారు. ఎస్టీ కార్పొరేషన్ కింద రుణాలు మంజూరు చేయాలని, కొత్త పంచాయతీల్లో నూతన రేషన్ దుకాణాలను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో భూ సమస్యలు ఎదుర్కొంటున్న గిరిజనుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. తండాల్లో వెలసిన మద్యం, బెల్టు షాపులపై ఎక్సైజ్ అధికారులు కఠినంగా వ్యవహరించాలన్నారు. విద్యా శాఖలో పలు సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆయన సూచనలు చేశారు. ఈ సందర్భంగా పలు మండలాల దరఖాస్తుదారులు హుస్సేన్ నాయక్‌కు సమస్యలపై వినతులు అందజేశారు. ఈ సమావేశంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో వెంకన్న, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతులు

జనగామ, ఆగస్టు 2 (నమస్తే తెలంగాణ) : గిరిజన బాలుర పాఠశాలలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్‌ను పలువురు కోరారు. జనగామ మండలం పసరుమడ్ల శివారు చంపక్‌హిల్స్ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను శుక్రవారం హుస్సేన్ నాయక్ పరిశీలించారు. విద్యార్థులకు వసతులు, భోజనం నాణ్యత వంటి అంశాలను ఆయన విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో చెట్లు, మొక్కలు ఏపుగా పెరిగి అపరిశుభ్రంగా ఉండడం చూసి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని గిరిజనులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని బంజారా నాయకులు ఆయనకు వినతిపత్రం అందజేశారు. చంపక్‌హిల్స్ పాఠశాలలో సుమారు 300 మంది విద్యార్థులుంటున్నా..సరిపడా తరగతి గదులు, హాస్టల్ గదులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తెచ్చారు. పాఠశాల పక్కనే ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 140లో ని ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించి తరగతి గదులు, హాస్టల్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలో ఐటీడీఏ, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. బంజారా భవన్‌కు అనుమతులు ఇచ్చినా స్థలం కేటాయించలేదని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు చేయాలని, ఉచిత న్యాయ సలహాకు న్యాయమూర్తులను కేటాయించాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు మూడ్ లక్ష్మణ్ నాయక్, గుగులోత్ లచ్చయ్య నాయక్, కౌన్సిలర్ అనిత, నాయకులు అజ్మీరాస్వామి నాయక్, లకావత్ నరేశ్‌నాయక్, భూక్యా చందు =నాయక్, ధర్మ బిక్షం, అజ్మీరా సురేశ్‌నాయక్ ఉన్నారు.

మోటార్ సైకిళ్ల దొంగ అరెస్టు

జనగామ, ఆగస్టు 2 (నమస్తే తెలంగాణ) : మోటార్ సైకిళ్ల చోరీకి పాల్పడుతున్న నిందితుడిని శుక్రవారం జనగామ పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను అర్బన్ సీఐ రఘుపతిరెడ్డి తెలిపారు. గతనెల 31న రాత్రి జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్‌కు చెందిన అంకం మనిదీప్ తన ఇంటి ముందు పార్కు చేసిన పల్సర్ వాహనాన్ని జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టుకు చెందిన ఉప్పు రమణారెడ్డి(27) చోరీకి యత్నించగా, బైక్ యజమాని గట్టిగా అరవడంతో అక్కడి నుంచి పారిపోయాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సై భరత్ కేసు నమోదు చేశారు. శుక్రవారం సాయంత్రం స్థానిక రైల్వేస్టేషన్ వద్ద వాహనాల తనిఖీలో కనిపించిన రమణారెడ్డిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని సీఐ రఘుపతిరెడ్డి తెలిపారు. ఇతడు జనగామ, వెల్గటూరు, గంగాధర, మల్యాల, వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో మోటర్ దొంగతనాలకు పాల్పడి జైలుకు వెళ్లి వచ్చాడని పోలీసులు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ తీర్పుపై సీఎం వైఖరి బాధాకరం

మాల మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి కుమార్ మాల

మాట్లాడుతున్న తాటి కుమార్‌మాల

జనగామ, ఆగస్టు 2 (నమస్తే తెలంగాణ) : సుప్రీంకోర్టు తీర్పును అధ్యయనం చేయకుండానే వర్గీకరణ అమలు చేసే బాధ్యత మాదేనని, అవసరమైతే ఆర్డినెన్స్ తెస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడడం శోచనీయమని మాల మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి కుమార్ మాల అన్నారు. శుక్రవారం జనగామలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చి గెలిపించిన మాలలను రేవంత్‌రెడ్డి విస్మరించారని పేర్కొన్నారు. మంద కృష్ణ మాదిగ బీజేపీకి మద్దతుగా వ్యవహరించినప్పటికీ మాదిగల పక్షాన అసెంబ్లీలో కాంగ్రెస్ ఏకపక్షంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు. మాలల అవసరం తీరిందని అనుకుంటున్న రేవంత్‌రెడ్డి మాదిగల మెప్పుకోసం ప్రకటన చేయడాన్ని మాల సమాజం తీవ్రంగా నిరసిస్తున్నదని అన్నారు. మాలలు మద్దతు ఇవ్వడం వల్లే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎనిమిది ఎంపీ సీట్లు గెలిచిందని ఆయన వివరించారు. మాదిగలు మద్దతు ఇవ్వడంవల్లే బీజేపీకి ఎనిమిది ఎంపీ సీట్లు వచ్చాయన్న సంగతి మరిచిపోవద్దన్నారు. మా వల్లే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని చెబుతున్న రాజకీయ పార్టీలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై అధ్యయనం చేసిన తర్వాత అసెంబ్లీలో చర్చ జరిపి ప్రకటన చేసి ఉంటే బాగుండేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై మాల మహాసభ జాతీయ నాయకులు రివ్యూ పిటిషన్ వేయబోతున్నారని చెప్పారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యం నాగభూషణం, జిల్లా కార్యదర్శి మేకల శంకరయ్య, నాయకులు కుడుదుల యాదగిరి, ఎండబట్ల పరశురాములు, అశోక్, ధర్మయ్య, గునిగంటి శేఖర్, గద్ద సాయికుమార్ పాల్గొన్నారు.

తల్లిపాలతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మనోహర

లింగాలఘనపురంలో జరిగిన ర్యాలీలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హంసమ్మ

బచ్చన్నపేట, ఆగస్టు 2 : పుట్టిన బిడ్డకు తల్లిపాలే పౌష్టికాహారంగా ఉంటుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మనోహర అన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో బాలింతలు, గర్భిణులను కలిసి పలు సూచనలు చేశారు. పుట్టిన బిడ్డకు గంటలోనే ముర్రు పాలు పట్టించాలన్నారు. ఆరు నెలలకు వరకు తల్లి పాలే ఇవ్వాలన్నారు. పిల్లల ఆరోగ్యంపై తల్లులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం ఏడో కేంద్రంలో మహిళా సాధికారిత జిల్లా కోఆర్డినేటర్ శారద ఆధ్వర్యంలో జెండర్ స్పెషలిస్టు పవిత్ర మహిళా చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వనజ, జ్యోతి, లక్ష్మి, విజయలక్ష్మి, కవిత, భాగ్యలక్ష్మి ,రజిని, బాలమణి పాల్గొన్నారు. గోపాల్‌నగర్‌లోజరిగిన అన్నప్రాసనలో అంగన్‌వాడీ టీచర్లు పస్తం లక్ష్మి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు హంసమ్మ, పుష్ప అధ్వర్యంలో మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రఘురామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ అంగన్‌వాడీ టీచర్లు కస్తూరి సావిత్రి, కొడితాల రాణి, నీలం ఇందిర, ఓడపెల్లి విజయలక్ష్మి పాల్గొన్నారు. కళ్లెంలో జరిగిన కార్యక్రమంలో గౌసియా పాల్గొన్నారు.

నర్మెటలో..

నర్మెట : తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పీహెచ్‌సీ వైద్యురాలు స్టెల్లా అన్నారు. శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏఎన్ ఎంలు, ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన ప్పటి నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీతాదేవి, హెల్త్ సూపర్‌వైజర్ భాగ్య, శ్రీను, పద్మావతి, ఏఎన్ఎంలు సుల్తానా, అమృత తది తరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : మండలంలోని కోమల్ల అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో అయుర్వేద డాక్టర్ శ్రీలత మాట్లాడారు. తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని ఆమె పేర్కొన్నారు. దీనిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బొల్లపల్లి ప్రేమలత, సుప్రియ పాల్గొన్నారు.

దేవరుప్పలలో..

దేవరుప్పుల : మండలంలోని మొండిచింత తండా అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వడ్లకొండ సావిత్రి మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సమత, అంగన్‌వాడీ టీచర్లు సాలమ్మ, మంగమ్మ, రేణుక, రామతార, కనకలక్ష్మి, కల్పన, యాదమ్మ పాల్గొన్నారు.

దశాబ్దాల పోరాట ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ

మందకృష్ణ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

దేవరుప్పుల, ఆగస్టు 2: దశాబ్దాల పోరాట ఫలితంగానే ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఆమోదం తెలిపిందని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాచర్ల బాబు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం మందకృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్గీకరణతో నిజమైన పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు జోగు సోమనర్సయ్య, జేరిసోతుల సాయిలు, మేడ సోమనర్సయ్య, కత్తుల సుధాకర్, బాషిపాక సోమయ్య, చింత యాదగిరి, బాసిపాక అబ్బయ్య,జోగు అయిలమల్లు, గోపాల్దాస్ మల్లేశ్ ,ఉప్పల రవి, సులుగురు మహేశ్, జోగు వీరస్వామి, గుండె రమేశ్ పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : ఎస్సీ వర్గీకరణకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చేపట్టిన పోరాటానికి అన్ని పార్టీల సహకారం ఉండడంతోనే సుప్రీంకోర్టు చట్టం చేసిందని సంఘం నాయకులు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎంఎస్‌పీ మండల ఇన్‌చార్జి పాకాల కుమారస్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర్ మాట్లాడుతూ ఈ విజయానికి అమరవీరులకు అంకితం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉదయ్‌కిరణ్,ఆల్వాల నర్సింగరావు, నల్ల అంజయ్య, ఆల్వాల ఎల్లయ్య, గందమల్ల కిష్టయ్య, కిషన్, శ్రీనివాస్, గణేశ్, కనకయ్య, రాజు, యాదయ్య, యాదగిరి, దేవయ్య పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషి చేశారని టీ-పీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కనకం రమేశ్ అన్నారు. శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూల మాల వేసి నివాళులర్పించారు. ఎస్సీ వర్గీకరణకు మందకృష్ణ మాదిగ పోరాటం చేయడంతో సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సింగపురం వెంకటయ్య, బాస్కుల ఎల్లయ్య, గుర్రం బాబురావు, చేపూరి కుమార్, రాజారపు ఏలియా పాల్గొన్నారు.

పాలకుర్తి ఎంపీడీవో ఆఫీస్ సూపరింటెండెంట్‌గా రవీందర్

పాలకుర్తి, ఆగస్టు 2: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా ఎస్ రవీందర్ శుక్రవారం విధుల్లో చేరారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడి సూపరింటెండెంట్ పుష్పలత దేవరుప్పులకు బదిలీ కాగా, జిల్లా పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తించిన రవీందర్‌ను ఇక్కడికి పంపారు. ఈ నేపథ్యంలో ఉద్యోగులు, సిబ్బంది రవీందర్‌ను కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాజగోపాల్, జూనియర్ అసిస్టెంట్ గట్టుమల్లు, యాదయ్య, యాకన్న పాల్గొన్నారు.

పాలకుర్తిలో జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలి

పాలకుర్తి,ఆగస్టు 2: అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి తక్షణమే పూర్తి చేయించాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి లేగ రామ్మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ల పనులు పూర్తి కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాలకుర్తిలో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలతోపాటు పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని రామ్మోహన్ రెడ్డి కోరారు. 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలకు పెంచాలని, తొర్రూరులోని 30 పడకల ఆసుపత్రిని వంద పడకలకు మార్చాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధికార పత్రినిధి చింత సృజన్, నాయకులు కమ్మగాని శ్రీకాంత్‌గౌడ్, దొంగరి మహేందర్, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల అధ్యక్షులు దుంపల సంపత్, పులిగిల్ల ఉపేందర్, కాసాని సత్తయ్య, నాయకులు సోమేశ్వర్, మారం రవి పాల్గొన్నారు.


అన్వేషితను సన్మానిస్తున్న ప్రతినిధులు

జనగామ సబ్ రిజిస్ట్రార్ కు సన్మానం

జనగామ, ఆగస్టు 2 (నమస్తే తెలంగాణ) : జనగామ సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన అన్వేషితను శుక్రవారం రియల్ ఎస్టేట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు బక్క శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మొహ్మద్ అబ్దుల్